
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
ఆదివారం, డిసెంబర్ 14, 2025 పేజీలు: 6









## రెండో విడత పోలింగ్‌కు

# సర్వం సిద్ధం..

-పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
-డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి తనిఖీ
-ఎన్నికల విధులకు గైర్హాజరైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం
-జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ : డిసెంబర్ 13ప్రజా జ్యోతి
ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎవరైనా సిబ్బంది అనధికారికంగా గైర్హాజరైనట్లయితే వెంటనే వారి పేర్లను సస్పెన్షన్కు సిఫారసు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగ వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా రెండో విడత ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్ల తీరుతెన్నులను సమీక్షించారు.

-మిగతా 2లో..



### రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు

# పకడ్బందీగా నిర్వహించాలి

- పోలింగ్, కౌంటింగ్‌లో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేదు
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి హెచ్చరిక

మహబూబ్ నగర్ డిసెంబర్ 13
(ప్రజాజ్యోతి బ్యూరో )
రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీసీ కానారేన్స్ హాల్ నుంచి పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవితో కలిసి, ఆదివారం జరగనున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై స్టేజ్%--%2 ఆర్వోలు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల

-మిగతా 2లో..






# సర్పంచ్ కుర్చీ... దక్కేదెవరికో..?

-పార్టీల నుండి టికెట్ ఇవ్వకపోయినా
-సొంతంగా నిలబడిన అభ్యర్థులు కొంతమంది
-ఓటర్లు ఏ గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తారో వేచి చూడాలి

కొల్లాపూర్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపురం నియోజ కవర్గం లో అన్ని గ్రామాలకు స్థానిక ఎలక్షన్ రెండో విడత జరుగుతున్న సందరరేగా గ్రామా లలో ఓటర్లు సిద్ధం అధికార పార్టీ కి ప్రతి పక్ష పార్టీకి బిజెపి ఇం డిపెండెంట్ స్థానిక సర్పంచ్ అభ్యర్థుల ఎలక్షన్లు ఆదివారం ఉదయం ఏడు గంట లకు ప్రారంభం ఒం టిగంటకు ముగింపు కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల్లో చేసిన అభివ ృద్ధి పనులు గురించే గ్రామాలలో అభివ ృద్ధి అంశం పైన ప్రచారాలు గ్రామ సర్పంచ్ అభ్యర్థులు. 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో చేసిన అభివ ృద్ధి పనుల గురించి

-మిగతా 2లో..

# రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

మేరకు పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, వార్డు సభ్యుల సంఖ్యను అనుసరించి కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం వీడియో గ్రాఫీ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే సస్పెన్షన్ వరకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌంటింగ్ పూర్తైన వెంటనే ఫలితాలను ప్రకటించాలని, బ్యాలెట్ పేపర్లను సీల్ చేసే సమయంలో కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్లలో మెటీరియల్ సరైన విధంగా ట్యాలీ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంపీడీవోలపై ఉందని స్పష్టం చేశారు. పోలింగ్ కూడా సవ్యంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు నిరభయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్పీ సీఈఓ, ఇంచార్జి డీపీఓ వెంకట రెడ్డి, ఆర్డీవో నవీన్, డీఈఓ, శిక్షణా నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుర్చీ దక్కేదెవరికో..


సర్పంచ్ అభ్యర్థులు గ్రామ అభివృద్ధి పైన ప్రచారాలు ముగిశాయి రేపు ఉదయం ఏడు గంటలకు గ్రామాలలో ఓటర్లు తమ ఓట్లు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించడానికి బూతుల దగ్గరికి వెళ్లి తమ అమూల్యమైన ఓటును చదివినియోగం చేసుకుంటున్నారు. ఒక్కొక్క గ్రామములో ఒక్కొక్క విధంగా పార్టీలు జండాలతో ప్రచారాలు చేశారు టిఆర్ఎస్ బిజెపి ఒకటిగా కాంగ్రెస్ పార్టీ ఒకటిగా ఇండిపెండెంట్ అభ్యర్థులు గ్రామాలలో జోరుగా ప్రచారాలు చేస్తున్నారు ఆదివారము రోజు ఉదయం ఏడు గంటలకు గ్రామాలలో వివిధ పార్టీల తరపున నిలబడిన అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్న ఓటర్లు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు గ్రామాలలో వారి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాలు చేసి గ్రామ అభివృద్ధి పై వివరణ చేసి ప్రజలకు ఓటు వేయించుకునే విధంగా శతవిధాలుగా ప్రయత్నాలు చేసి ఉక్కిరిబిక్కిరి అయి నేటితో వివిధ పార్టీల నుండి నిలబెట్టిన అభ్యర్థుల ఫలితాలు రేపు సాయంకాలము 5 గంటల తరువాత బయటికి అధికారం గా ప్రకటిస్తారు. కాంగ్రెస్ పార్టీ ఇంద్రమ్మ పరిపాలన ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించిన నిలబడిన అభ్యర్థులు ఎమ్మెల్యే మంత్రి ప్రజాప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు. 10 సంవత్సరాల అభివృద్ధికి రెండు సంవత్సరాల అభివృద్ధికి మధ్యల యుద్ధం రేపటి ఓటు వేసే ప్రజల చేత ప్రజా తీర్పుతో ముగుస్తుంది ఇండిపెండెంట్ అభ్యర్థులు రెండు పార్టీలు అభివృద్ధి విషయం పైన గ్రామాలలో ప్రజలకు క్లుప్తంగా వివరించి దొంగను మించిన దొంగలు ఉన్నారు జాగ్రత్త ఇద్దరు దొంగలే తోడుదొంగలు మళ్ళీ మీరు మోసపోవద్దు అని ప్రజల వివరిస్తూ ఆదివారము రోజు జరుగుతున్న స్థానిక ఎలక్షన్లో మంచి చెడు మధ్యలో యుద్ధం మొదలయ్యింది గెలుపు ఎవరిదో వేచి చూడాలి. మండలంలో 10 గ్రామపంచాయతీలు ఉంటే 8 గ్రామ పంచాయతీల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ లీడర్ల సమాచారం. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలకు సరైన పాలన అందించలేదని ప్రజల అసంతృప్తిగా ఉన్నారని మండలంలో 8 మాకే వస్తాయి అని టిఆర్ఎస్ పార్టీ లీడర్లు సమాచారం. కొల్లాపూర్ నియోజకవర్ లో ఉన్న ఏడు మండలాలలో వందకు 80% కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలుపు మాదే అని కాంగ్రెస్ పార్టీ లీడర్ల సమాచారం. లేదు 100కు 80% బిఆర్ఎస్ పార్టీ సర్పంచులదే గెలుపు అని టిఆర్ఎస్ పార్టీ లీడర్ల సమాచారం. కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ టికెట్ ఇవ్వలేదని అభ్యర్థులు కొందరు టిఆర్ఎస్ పార్టీలో టికెట్ ఇవ్వలేదని అభ్యర్థులు కొందరు. ఏ పార్టీ నుండి టికెట్ ఇవ్వకపోయినా సొంతంగా నిలబడిన అభ్యర్థులు కొంతమంది.ఆదివారం రోజు జరిగే స్థానిక ఎలక్షన్ లో ఓటర్లు ఎవరి గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తారో గెలుపు ఎవరిదో గ్రామంలో సర్పంచ్ కుర్చి ఎవరికి దక్కుతుందో ఉత్కంఠగా మారిన గ్రామ పంచాయతీ ఎలక్షన్.

## రెండో విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

నాగర్ కర్నూల్ నియోజకవర్గపరిధిలోని తిమ్మాజీపేట మండల కేంద్రంలో గుడ్ షెఫర్డ్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పంపిణి కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని విడిగా గుర్తించి సిద్ధంగా ఉంచాలని,పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల్లో బందోబస్తుకు నియమించిన పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ తనిఖీ చేసిన కలెక్టర్ సకాలంలో నిర్దేశిత పోలింగ్కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని మైక్రో అబ్జర్వర్లను కోరారు.బ్యాలెట్ పత్రాలను అత్యంత జాగ్రత్తగా తనిఖీ చేసి ప్యాకింగ్ చేయాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత ఓటింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకొని సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లతో కూడిన అన్ని బృందాలు హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు వంటి కీలక పోలింగ్ సామాగ్రి తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసు బందోబస్తు ఉండాలని,ఎలాంటి లోపాలు లేదా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని,డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ సదుపాయాలు, రాకపోకల మార్గాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ఆదేశించారు.అనంతరం తిమ్మాజీపేట మండల పరిధిలోని అవంచ గ్రామంలో రెండోవ విడుత ఆదివారం జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో భాగంగా తిమ్మాజీపేట మండలంలోని అవంచ గ్రామంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను సందర్శించి పోలింగ్కేంద్రం ఏర్పాట్లను కలెక్టర్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎలాంటిసమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు.కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్,స్థానిక మండల అధికారులు ఉన్నారు.

## రెండో విడత సర్పంచి ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

**- శాంతియుత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఎస్పీ దరావత్ జానకి**



మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఈ నెల 14న జరగనున్న రెండో విడత గ్రామ సర్పంచి ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. హన్వాడ మండలం టంకర గ్రామంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని శనివారం ఎస్పీ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామాల్లో పికెటింగ్, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించిన ఎస్పీ, ఓటర్లు ధైర్యంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపూర్ ఉపసర్పంచ్ గా చెన్నోజు ప్రసాద్ ఎన్నిక



**వెల్దండ( ప్రజా జ్యోతి) డిసెంబర్ 13:**
వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్ గా చెన్నోజు ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, వరుసగా మూడుసార్లు వార్డు మెంబర్గా గెలుపొంది, మూడోసారి ఉపసర్పంచ్ గా ఎన్నిక కాబడినందుకు, అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## గ్రామంలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందజేస్తా

- గ్రామంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాం
-పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తా
- సర్పంచ్ అభ్యర్థి పనిగంటి శ్రీదేవి నరసింహ



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వపరంగా అందే సంక్షేమ ఫలాలను అర్హులైన పేదవారికి అందించడమే తమ అభిమతామని సర్పంచ్ అభ్యర్థి పొన్గంటి శ్రీదేవి నరసింహ స్పష్టం చేశారు. శనివారం గ్రామ ప్రజలతో కలిసి ముమ్మురంగా ప్రచారం నిర్వహిస్తారు. ఈ సందరరేగా సర్పంచ్ అభ్యర్థి శ్రీదేవి నరసింహ మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి గ్రామం శుభ్రంగా ఉండే విధంగా నిరంతరాయంగా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందజేస్తామని ఈ సందరరేగా ఆమె భరోసా కల్పించారు. రాజకీయ నేపథ్యం కుటుంబం నుంచి వచ్చానని సర్పంచ్ అభ్యర్థిగా గువ్వలను పల్లి గ్రామ ప్రజలు ఓటు వేసి ఆశీర్వదిస్తే గ్రామంలో మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారిస్తామన్నారు. మేము ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహించామని డిండి గ్రామంలో సాయిబాబా గుడి నిర్మాణం తో పాటు గువ్వలోనిపల్లి గ్రామంలో అంజనేయ స్వామి దేవాలయానికి సహాయం అందజేస్తున్నామని ఆమె వ్యాఖ్యానించారు. గ్రామ ప్రజలు తమ వెంట ఉన్నారని సర్పంచ్ గా గెలవడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## భక్తి శ్రద్ధలతో శ్రీ చెన్నదాసుల 61వ ఆరాధన మహోత్సవం

నవాబుపేట : నవాబ్ పేట మండలం పరిధిలోని దయాపంతుల పల్లి గ్రామంలో శనివారం ప్రముఖ సంకీర్తన చార్యులు శ్రీ శ్రీ చెన్న దాసుల వారి 61 వ ఆరాధనామహోత్సవం భక్తులు ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈయన గురువు బహుభాషా సంకీర్తనచార్యులు సర్వశక్తివంతమైన గురువు శ్రీ శ్రీ వేపూర్ హనుమద్దాసుల వారి పరంపర. ఈయన వ్రాసిన శ్రీ రామ భక్తి కీర్తనలు యావత్ తెలుగు రాష్ట్రల్లో ఇంకా ఆధ్యాత్మిక భజనకార్యక్రమాల్లో పాడుతున్నారు భక్తులు. ఈ కార్యక్రమం లో ఈయన వంశం పరంపర్య చంద్రయ్య, హనుమంతు, భక్తులు రాఘవేంద్ర చారి, పోలీస్ కృష్ణ, యాదయ్య, రాంచంద్రయ్య, సత్యయ్య చారి, లింగమయ్య. బాలరాజు సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రజల మద్దతు

**- కాంగ్రెస్ బలపరిచిన సర్పంచుల ఘన విజయం**

**- మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో 12 గ్రామాల్లో కాంగ్రెస్‌కు మెజార్టీలు**




**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను చూసే ప్రజలు మహబూబ్‌నగర్ రూరల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక సంఖ్యలో సర్పంచులుగా గెలిపించారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి తెలిపారు.జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నూతనంగా గెలుపొందిన సర్పంచులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూరల్ మండలంలోని 12 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మంచి మెజార్టీలతో సర్పంచులుగా విజయం సాధించారని చెప్పారు.నిరుపేదల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. ఎన్నో ఆపోహాలు స ృష్టించినప్పటికీ ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మాండమైన విజయాన్ని అందించారని అన్నారు. నోటిఫికేషన్ వచ్చిన వెంటనే మొదటి విడత ఎన్నికలు జరగడం, సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపికలో కొంత ఇబ్బంది ఎదురైనప్పటికీ, ముఖ్యమైన గ్రామ పంచాయతీల్లో భారీ మెజార్టీలతో గెలుపొందామని తెలిపారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారినే సర్పంచులుగా నిలబెట్టామని, ప్రజలు కూడా అదే విశ్వాసంతో ఆదరించారని చెప్పారు. రూరల్ మండలంలో కాంగ్రెస్‌కు మద్దతిచ్చిన ప్రజలకు క ృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నూతన సర్పంచులు మాధవ రెడ్డి, రంగయ్య, రాజు గౌడ్, బాబు రావు, ధర్మపూర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఎప్పుడు

## పసుపుల ఈదన్న



**కొల్లాపూర్ డిసెంబర్ 13 ప్రజాజ్యోతి**

మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న చెక్కయిపల్లి వార్డులో పసుపులో ఏదన్నా ఇల్లు లేదని ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వ పరిపాలనలో ఎందర్మ ఇండ్ల రాజ్యము ఉందని పలుసార్లు నాకు చెప్పి ఇల్లు సాంక్షన్ అయినదని చెప్పినారు కానీ తీరా చూసిన తర్వాత ఇల్లు లేదు వార్డులో వాస్తవానికి ఇరుగుపొరుగు వారిని తెలుసుకోండి గుడిసె వేసుకొని నా జీవితం కొనసాగిస్తున్నాను. కౌన్సిలర్లకు నాపైన చెడు మాటలు చెప్పి శాంక్షన్ అయిన ఇల్లును శాంక్షన్ లేదని చెప్పారునిల్వ నీడలేని పసుపుల ఈదన్నకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి చుక్కాయిపల్లి గ్రామ మూడవ వార్డుకు సంబంధించిన పసుపుల ఈధన్న కి గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయితే ఆ ఇంటిని రద్దు చేశారని బాధితుడు ఏదన్న తెలిపారు.గుడిసే ఉన్న వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పసుపుల.ఈదన్న కి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకపోవడం చాలా దారుణం ఇదేనా నాకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన పత్రాన్ని అతని చేతికి అందజేయాలని బాధితుడు ప్రభుత్వానికి ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**అడ్డాకుల. డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)**

అడ్డాకుల మండల కేంద్రంలోని శిరిడి శివాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహానికి అభిషేకాలు చేసి స్వామి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు న ృత్యాలు చేశారు. 18 సార్లు అయ్యప్ప స్వామి మాల ధరించిన దేవరాజు గురుస్వామిని ఘనంగా షాలువాలతో సన్మానించారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం సాయంత్రం స్వామివారి విగ్రహాన్ని పల్లకిలో ఉంచి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ వేసిన భక్తులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ అభ్యర్థి హనుమంత రెడ్డి


**నర్వ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని రామాలయం దేవాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తీలేటి హనుమంత రెడ్డి జన్మదిన సందరరేగా, శనివారం ఆయన, రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు, ఈ సందరరేగా ఆయన ప్యానెల్ వార్డు మెంబర్లు అందరు కూడా, రామాలయంలో పూజలు జరిపి ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు, అనంతరం గ్రామంలోని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు, ఈ పూజా కార్యక్రమంలో, మద్దతు ధరలు టిఆర్ఎస్ నాయకుడు దండు అయ్యప్ప డాక్టర్ శంకరు, కాంగ్రెస్ నాయకులు పరుశు రాం రెడ్డి, డి క ృషా?రెడ్డి, నరసింహ, మాజీ ఎంపిటిసి అయ్యన్న, వెంకట్రామారెడ్డి, రామ్ రెడ్డి, దండు అజయ్,దండు నరేష్, కటిక శ్రీనివాసరావు,



## ఏకగ్రీవమైన సర్పంచ్ వార్డు మెంబర్లను అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 13:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం రాజ శ్రీ గార్లపాడు గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,10 వార్డు మెంబర్ల ను గ్రామ ప్రజలంతా ఒక్కటై ఏకగ్రీవం చేయడం జరిగింది.ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఏకగ్రీవమైన సర్పంచును వార్డ్ మెంబర్లను పూలమాల శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎదిర గ్రామంలో సామూహిక మహాపడి పూజ

**- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగర పరిధిలోని ఎదిర గ్రామంలో నిర్వహించిన సామూహిక మహాపడి పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ పాల్గొని అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించిన ఆయన, భక్తులందరికీ అయ్యప్ప స్వామి క ృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు, ఐక్యత పెరగాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో శివశంకర్, నాని, నర్సింహులు, చింటు, పెద్దగొల్ల నర్సింహా, శాంతయ్య, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొనగా, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రులే పేదల పాలిట విశ్వసనీయ వైద్య కేంద్రాలు

## – నవజాత శిశువుల తల్లులకు 'యెన్నం హెల్త్ కిట్లు' పంపిణీ చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

పేద ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులే పేదల పాలిట నమ్మకమైన ఆశ్రయంగా మారాలన్న దిశగా తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించి, నియోజకవర్గానికి చెందిన నవజాత శిశువుల తల్లులకు ప్రత్యేకంగా రూపొందించిన 'యెన్నం హెల్త్ కిట్‌లను' పంపిణీ చేశారు. ప్రసవానంతరం తల్లులు, శిశువులకు అవసరమయ్యే కీలక వస్తువులు ఈ కిట్‌లలో పొందుపరిచినట్లు తెలిపారు. తల్లి%--%శిశు ఆరోగ్య పరిరక్షణే సమాజ భవిష్యత్తుకు పునాదని పేర్కొన్నారు. ఈ సందరరేగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, చికిత్స విధానాలు, సిబ్బంది పనితీరును ఆయన సమీక్షించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సేవలను అభినందిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర చికిత్సలు, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై ఆర్ఎంఓ డాక్టర్ శ్వేత, డాక్టర్ అర్చనలతో చర్చించారు. ఆసుపత్రిలో వైద్య పరికరాల కొరత లేకుండా అవసరమైన అన్ని పరికరాల జాబితాను సిద్ధం చేసి వెంటనే తన ద ృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రభుత్వ సహకారంతో పాటు తనవంతు ప్రయత్నాలతో కూడా ఆసుపత్రి అభివ ృద్ధికి నిధులు సమకూర్చేందుకు క ృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ



ఇచ్చారు. హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యుడు బెజ్జుగం రాఘవేందర్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, రోగులతో పాటు ఆసుపత్రికి వచ్చే సహాయకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకుని ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వారికి స్నాన సౌకర్యం కల్పించేందుకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని విధాలా బలోపేతం చేసి, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలకు సమానమైన చికిత్స అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సయ్యద్ మోసిన్, షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి అన్నప్రసాద క్షేత్రం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక



## – భక్తులకు అన్ని వసతులతో ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

భక్తుల సేవే పరమావధిగా, ఆధ్యాత్మికతతో పాటు మానవీయ విలువలను పెంపొందించే కేంద్రంగా అయ్యప్ప స్వామి అన్నప్రసాద క్షేత్రాన్ని అదు ్తేంగా అభివ ృద్ధి చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని వసతులు కల్పించి, ఈ క్షేత్రాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఆదర్శవంతమైన అన్నప్రసాద కేంద్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న అయ్యప్ప స్వామి అన్నప్రసాద క్షేత్రాన్ని శనివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందరరేగా గురు స్వాములు వేణుగోపాల్, నారాయణ, గుండా మనోహర్ తదితరులతో కలిసి ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, భవిష్యత్తులో అవసరమయ్యే వసతులు, భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్త ృతంగా చర్చించారు. క్షేత్రంలో నిర్మాణంలో ఉన్న వంటశాల, స్నానాల గదులను ఆయన పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్నప్రసాద క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భోజన వసతులు, తాగునీరు, విశ్రాంతి ప్రదేశాలు, పరిశుభ్రత, విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివ ృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా అవసరమైన పనులు ప్రారంభించి, ఈ క్షేత్రాన్ని గొప్ప ఆధ్యాత్మిక%--%సామాజిక సేవా కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాదం అందించడం గొప్ప పుణ్యకార్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఇటువంటి సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో భక్తుల సంఖ్య పెరిగినా కూడా సజావుగా నిర్వహణ జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చల్వగాలి శ్రీనివాసులు, ఇటుకబట్టీ శ్రీను, రాఘవేందర్, గుండా మనోహర్, ఎమ్మెల్యే పీఏ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక అయ్యప్ప మహాపడిపూజతో సామాజిక ఐక్యత, ఆధ్యాత్మిక శాంతి

## – పాత పాలమూరులో నిర్వహించనున్న పడిపూజకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సామూహిక అయ్యప్ప మహాపడిపూజల ద్వారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక శాంతి నెలకొంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయ్యప్ప స్వామి బోధించిన ధర్మం, నియమం, ఆత్మనియంత్రణ వంటి విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని పాత పాలమూరు ప్రాంతంలో ఉన్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించనున్న సామూహిక అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి పాతూరు కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు ఆహ్వానం అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామూహిక పడిపూజల ద్వారా భక్తుల మధ్య సోదరభావం మరింత బలపడుతుందని, కులమతాలకు అతీతంగా సమాజం ఐక్యతతో ముందుకు సాగేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని, పాత పాలమూరు ప్రాంతం సుభిక్షంగా, సర్వతోముఖాభివ ృద్ధితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, బాలు, శ్రీహరి, వెంకటేష్, ఆది తదితరులు పాల్గొన్నారు.



# నర్వ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా వెంకటేశ్వర రెడ్డి,

## ఇంటింటి ప్రచారంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగుల లక్ష్మీకాంతరెడ్డి



**నర్వ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా జిల్లా నర్వ మండలం కేంద్రం నర్వ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి ని గెలిపించాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతారెడ్డి, ఇంటింటి ప్రచారంలో కోరారు, శనివారం నరువ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం కొనసాగించారు, ఆయా వార్డులలో వాడు మెంబర్లతో కలిగి సర్పంచ్ అభ్యర్థిని వెంబడి వేసుకొని ఓటర్లను, తమ అభ్యర్థి గుర్తుకు ఓటేసి గెలిపించాలని, ఆయన కోరారు, వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే గ్రామాభివ ృద్ధికి తనవంతుగా క ృషి చేస్తానని తెలిపారు, భాజపా అభ్యర్థి నర్వ మండల కేంద్రంలో గెలిపించుకుంటే భారతీయ జనతా పార్టీ, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ప్రత్యేక నిధులతో, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసుకోవచ్చని ఆయన కోరారు, ఈ ప్రచారంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గూడెం గ్రామంలో ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చిన్నంబావి: డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)**

ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఐకేపీ సీసీ మాధవ్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ. 2389, బీ గ్రేడ్ వరికి క్వింటాల్‌కు రూ. 2369 చెల్లించనున్నట్లు తెలిపారు. అదనంగా బోనస్‌గా క్వింటాల్‌కు రూ. 500 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఐకేపీ ఆధ్వర్యంలో నేరుగా కొనుగోలు చేయడం వల్ల రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరీష. పెదగాలన్న .మామిళ్ళపల్లి కురుమయ్య .వెంకటేశ్వర శెట్టి. మావిళ్ళపల్లి గోపాల్ .మేకల బాలస్వామి. సత్యనారాయణ. తూముకుంట శాంతయ్య. మార్కంశాంతయ్య గ్రామ మహిళా సంఘాల సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

## – మిడ్జిల్, దేవరకద్ర డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన చేసిన సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 13 ( ప్రజాజ్యోతి బ్యూరో )**

గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లను గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి పరిశీలించారు. ఈ సందరరేగా మిడ్జిల్, దేవరకద్ర మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాలను ఆమె సందర్శించారు. మిడ్జిల్ మండలంలో ఎం.పి.డి.ఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన సాధారణ పరిశీలకురాలు, పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందరరేగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పోలింగ్ సామగ్రి పంపిణీ, సిబ్బంది నిర్వహణ, ఇతర ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకురాలికి వివరించారు.అనంతరం దేవరకద్ర మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కూడా సందర్శించిన కాత్యయని దేవి, అక్కడి పోలింగ్ సామగ్రి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను



కచ్చితంగా పాటిస్తూ ఎన్నికల నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు.గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె ఈ సందరరేగా ఆదేశించారు.

# గ్రామాలలో ఓటర్లకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే సమయం నేటితో ఆసన్నమైనది.

## భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు

**కొల్లాపూర్ డిసెంబరు 13 ప్రజా జ్యోతి**

రెండో విడత స్థానిక ఎన్నికల్లో భాగంగా కొల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో ముగిసిన అలాయ్ బలాయి నేటితో ముగింపు ఓటర్లు ఓటు ఆదివారము ఉదయము ఏడు గంటలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును గ్రామాలలో వినియోగించుకోబోతున్న సమయం ఓటర్లకు ఆసన్నమైనది. భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు భారతీయ జనతా పార్టీ ఆఫీసులో నియోజకవర్గంలో ఉన్న గ్రామల ప్రజలను ఓటర్లను అధికార పార్టీ నాయకులు మంత్రి జూపల్లి క ృషా?రావు భయాందోళనకు గురి చేస్తున్నారని నాకు సమాచారం ఉన్నది కాబట్టి ఓటర్ మహాశయులు మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు ఎందుకంటే గ్రామ సర్పంచుకు వచ్చే నిధులు కేంద్ర ప్రభుత్వము ద్వారా నరేంద్ర మోడీ ద్వారా మీ గ్రామపంచాయతీకి నిధులు వస్తాయి కాబట్టి మీరు ఎవరికి భయపడాల్సిన అవసరము లేదు. అధికార పార్టీ నాయకులు మీ ఇంటికి వచ్చి ఇంద్రమ్మ ఇండ్లు ఇస్తామని మరియు మూడు సంవత్సరాలు అధికారంలో ఉన్నాము మీ గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తాము సాంక్షన్ అయిన ఇండ్లు మీ అందరికీ వస్తాయి మీరు ఓటు వేయకపోతే మళ్లీ అవి రావు అని మాయ మాటలు చెప్పి మిమ్ములను మాయలో పడేసి ఓట్లు దొంగలించుకోవడానికి లేనిపోని కల్లమ్మ కథలు చెబుతారు. మీరు ఎవరు వాళ్లు చెప్పిన మాటలను వినకూడదు టిఆర్ఎస్ బిజెపి బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి గెలిపించండి. ఎందుకంటే గ్రామంలో ప్రతిపక్ష పార్టీ సర్పంచుగా గెలిస్తే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొట్లాడి గ్రామానికి నిధులు తెచ్చే బాధ్యతగా ఆయనకు ఉంటది కాబట్టి టిఆర్ఎస్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుంటే మీ గ్రామ అభివ ృద్ధి అవుతుంది. అనంతరం అధికార పార్టీ ఉంటేనే గ్రామంలో పనులు జరుగుతాయా లేకపోతే జరగవా మాయ మాటలు చెప్పి మీ ఓట్లను వేయించుకోవడానికి వారి మాటలకు మోసపోవద్దు ఎందుకంటే గెలిచిన తర్వాత వాళ్ళు ఊసరవెల్లి లాగా రంగులు మారుస్తారు మాట మారుస్తారు వాళ్ల మాటలకు గారడి మాటలకు మోసపోవద్దు ఆలోచన చేయండి ప్రజలారా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న మీ గ్రామాల్లో ఏ అభివ ృద్ధి జరిగిందో మీరే చూడండి ఆలోచించండి నేను వట్టి మాటలు చెప్పడం కాదు మీ కళ్ళముందు మీ ఇంటి



ముందు ఉన్న సిసి రోడ్లో పరిస్థితి డ్రైనేజీ కాలువల పరిస్థితి మురికి కాలువలు ఏ విధంగా ఉన్నాయో మీ కళ్ళకు కట్టినట్లుగా కనబడుతుంది అందువలన మీరు ఆలోచించి టిఆర్ఎస్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే. కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ మీద కొట్లాడి మీ ఊరు అభివ ృద్ధికి నేను మీకు మాటిస్తున్న. ఎందుకంటే నాకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సపోర్టు ఉంది కాబట్టి మీ గ్రామాలకు నాకు నిధులు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటానని ప్రజలకు మాట ఇస్తున్న. గ్రామాలలో కాంగ్రెస్ అధికార పార్టీ నిలబెట్టిన అభ్యర్థులు గెలిస్తే అన్ని మోసాలే చేస్తారు ఎందుకంటే చేను గెట్ టు పంచాయతీలు పోలీస్ స్టేషన్ పంచాదులు బి చిన్నదానికి పంచాది పెట్టుకొని పోలీస్ స్టేషన్కు మిమ్ములను పెట్టే ఆలోచనలు ఎక్కువగా ఉంటాయి అందువలన ఒక్కసారి మీరు మోసపోయిన అందుకే రెండు సంవత్సరాలు అనుభవిస్తున్నారు మళ్లీ ఆ తప్పు చేయకండి ఒక్కసారి ఆలోచన చేసి బిజెపి టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించండి. కేంద్ర ప్రభుత్వము మీకు అండగా ఉంటుంది మీ గ్రామం డెవలప్ కొరకు కేంద్ర బడ్జెట్ మీకు గ్రామానికి తప్పనిసరిగా వస్తుంది మీరు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు మీ గ్రామానికి రాష్ట్ర నిధులు కావు కేంద్ర నిధులు ఎక్కువగా ఉంటాయి భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ఈరోజు ఓటు అనే ఆయుధాన్ని మీరు సరైన నాయకత్వాన్ని సరైన నాయకుడు మీ అందుబాటులో ఉండేవాడు ఎంచుకొని గ్రామ భవిష్యత్తుకు ముందడుగు వేసే నాయకుని ఆలోచించి సరైన పద్ధతిలో ఓటును వినియోగించుకోండి

# మొదటి విడత ఫలితాల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలి

## -ఎంపీ డాక్టర్. మల్లు రవి

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత కంటేమెరుగైన ఫలితాలు సాధించాలని ఎంపీ.మల్లురవి అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేసారు.ఏడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ సర్పంచ్,వార్డు అభ్యర్థులకు మద్దతు ఇచ్చి ప్రతి కార్యకర్త కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం పనిచ ేయాలన్నారు.ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంచేసి ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసేలా క ృషి చేయాలనీ పార్టీ శ్రేణుల విజ్ఞప్తిచేశారు.



# ఆత్మీయ మిత్రుడు యొక్క పాడేను మోసిన ఎమ్మెల్యే

## -గుండెపోటుతో అకాల మరణం -శోక సముద్రంలో అభిమానులు







**గద్వాల ప్రజా జ్యోతి డిసెంబర్ 13:**

జోగులాంబ గద్వాల జిల్లా అనంతపురం గ్రామ నివాసి అయిన గద్వాల మాజీ ఎంపీపీ అల్వాల ప్రతాప్ గౌడ్ 12వ తారీఖున రాత్రి 7 గంటల సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణం 13 వ తేదీన ప్రతాప్ గౌడు అంతిమ యాత్ర అనంతపురం స్వగ్రామంలో జరుగగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల క ృష?మోహన్ రెడ్డి పాల్గొని తన ఆత్మీయ మిత్రుడి పాడే మోస్తూ కన్నీటి పర్వాంతమయ్యారు ప్రతాప్ గౌడ్ మరణం కుటుంబీకులకు అభిమానులకు తీరని లోటుగా భావిస్తున్నారు.

# ఓటర్లలో ఉత్సాహం పెంచుతున్న స్వతంత్ర అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్.

## - గత పాలకులు వీపనగండ్ల గ్రామాన్ని అభివ ృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారు.

## -తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

గత పాలకులు వీపనగండ్ల గ్రామ అభివ ృద్ధిని గాలికి వదిలేసారని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న అన్నారు. శనివారం గ్రామంలో మీసాల రామన్న బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ ను గెలిపించాలని ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందరరేగా మీసాల రామన్న మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేయకుండా విస్మరించారని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మీసాల రేణుక ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# హైదరాబాదులో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విలేజి ఓటర్లు

**-మళ్లీ గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో హైదరాబాదులో ఉన్న విలేజి ఓటర్లు**
**-ఇలాంటి అనేక గ్రామాలలో ఇదేతతంగా నడుస్తుంది హైదరాబాదులో ఓటు విలేజ్ లో ఓటు**
**-ఇలాంటి ఓటర్ల పైన ఎన్నికల కమిషనర్ దృష్టి పెట్టాలి**




**కొల్లాపూర్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గం లోని అనేక గ్రామాలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ, బోరబండ, రహీమత నగర్, కాన్మెట్ట, తదితర ప్రాంతాలలో నివాసం ఉంటున్న కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన వలస ఓటర్లు స్థానికంగా నివాసం ఉంటూ ఇల్లు కట్టుకొని కొన్ని సంవత్సరాల నుంచి జీవిస్తూ ఒక ఓటును జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఇంతకు అమ్ముకున్న సంగతి తర్వాత తెలంగాణలో గ్రామీణ ప్రాంతాలు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ ఓట్లలో హైదరాబాదులో నివాసం ఉంటున్న వలస ఓటర్లు సొంత గ్రామంలో కూడా ఓటు హక్కు కలిగి ఉన్నారు గ్రామపంచాయతీ ఎన్నికల సర్పంచ్ అభ్యర్థి కోసం హైదరాబాదు నుంచి వేల రూపాయలు డబ్బులు తీసుకొని హైదరాబాదు నుంచి సొంత గ్రామాలకు బయలుదేరుతున్నారు ఇలాంటి డబల్ ఓటర్లను ఎన్నికల కమిషనర్ వెంటనే ఆధార్ కార్డు ఆధారంగా రెడ్ హ్యాండుగా పట్టుకొని శిక్షించాలని లేకపోతే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యులు కారని సర్పంచ్ గెలుపును న్యాయస్థానంలో తీర్పు పొంది రద్దు చేస్తామని ఓటు హక్కు లేని నిరుద్యోగ యువతీ యువకులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలలో చోట నాయకులు తప్పుడు ఓటర్ లిస్టు నమోదు చేయడం చనిపోయిన వ్యక్తుల పేర్లు ఇప్పటికి కూడా దర్శనం చూపడం. సంబంధిత బూత్ లెవెల్ అధికారులు బిఎల్ఓ రెవెన్యూ శాఖ మండల పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల ఓటర్ లిస్టులో అక్రమాలు ఉన్నాయని నిరూపిస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయిస్తున్నట్టు తెలుస్తుంది. ఇది నిజం కాదా. హైదరాబాదులో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓటు గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు ఇలాంటి అనేక గ్రామాల్లో ఇదే తతంగం నడుస్తున్నట్టు తెలుస్తుంది దీనిపైన ఫిర్యాదు చేస్తాం వదిలిపెట్టే ప్రసక్తి లేదు గ్రామాలలో మేధావులు యువతలు మాట్లాడుతున్న సమాచారం ఉన్నది.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు

**-అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు**



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

రెండవ విడత గ్రామ సర్పంచ్ ఎన్నికలకు భారీబందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. జిల్లా వ్యాప్తంగా 900 పోలీసులతో భారీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లాలో రేపు రెండవ విడతకొల్లాపూర్,కోడేరు,పెంట్లవెల్లి,పెద్దకొత్తపల్లి,నాగర్‌కర్నూల్,బిజినపల్లి,తివ ్మాజిపేట మండలాల్లో పోలింగ్ ఉంటుందని,రెండవ విడతలో 151గ్రామ పంచాయతీల్లో పోలింగ్ లో 42 గ్రామపంచాయతీలను సమస్యాత్మక కేంద్రాలుగాగుర్తించడం జరిగిందని సమస్యాత్మక కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చెసామని ఎలాంటిఆవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని,ప్రజలు స్వేఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసామన్నారు.

# పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రంలో వైద్య శిబిరం

**-జిల్లా వైధ్యాధికారి డాక్టర్ కె. రవికుమార్**



**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా తిమ్మాజీపేట్,బిజినపల్లి,నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి,కొల్లాపూర్ మండలాల కేంద్రంలో ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్టు జిల్లా వైధ్యాధికారి డాక్టర్ కే.రవికుమార్ శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న సిబ్బందికి అవసరమైన ప్రథమ చికిత్స మరియు మందులను అందిస్తున్నామన్నారు. ఆదివారము ఎన్నికల సామాగ్రిని తీసుకునే సమయంలో కూడా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆదివారం రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రాల వద్ద కూడా ప్రథమ చికిత్స శిబిరాలనునిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలోపెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారి డాక్టర్ వాణి,డాక్టర్ నీరజ్,ఎం ఎల్ హెచ్ పి రామక ృషా?రెడ్డి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసులు,ఎం.పి.హెచ్.ఈ.ఓ ఫసీయుద్దీన్,హెల్త్ అసిస్టెంట్ టి.యాదగిరి ఆశాలు పాల్గొన్నారు.

# తాళ్ల నర్సింహాపూరం లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కొరకు ప్రచారం చేసిన మంత్రి జూపల్లి కృషారావు



**కొల్లాపూర్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గంలో మొట్టమొదటిగా ఏర్పడ్డ తాళ్ల నరసింహాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పుట్ట అరుణ ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మంత్రి జూపల్లి క ృషా?రావు ప్రచారంనిర్వహించారు. గ్రామాభివ ృద్ధి కోసం కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలనికోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నో అభివ ృద్ధి జరిగాయని వివరించారు. మళ్లీ మీరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి మీ గ్రామాన్ని అభివ ృద్ధి వైపు ముందుకు సాగుతుందని అదేవిధంగా మీ గ్రామంలో విద్యా వైద్య ఆరోగ్య అన్ని సదుపాయాలు కల్పించే విధంగా అభ్యర్థిని మీరు నేర్పించండి.

# ప్రచారంలో దూసుకొని వెళ్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి

**- ఒక్కసారి సర్పంచ్గా అవకాశం కొనికల్పిస్తే**
**- గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి పరుస్తా**
**- చందాపూర్ సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతి ప్రతినిధి**

నాగర్ కర్నూలు జిల్లా చందాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి తమాదైనా శైలిలో, ప్రచారంలో దూసుకుని వెళ్తున్నారు. శనివారం గ్రామంలో నాయకులతో కలిసి ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందఠరేగా సర్పంచ్ అభ్యర్థి తిప్పర్తి పవన్ రెడ్డి మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తిని ఒకసారి గ్రామ సర్పంచ్గా అవకాశం కల్పించాలని ప్రజలకు ప్రచారంలో భాగంగా విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ద ృష్టి సారిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా వచ్చే సంక్షేమ ఫలాలను అర్హులైన పేద ప్రజలకు నిస్వార్థంగా ఎలాంటి ప్రయోజనాలు లేకుండా పేద ప్రజలకి అందజేస్తానన్నారు. చందాపూర్ గ్రామాన్ని అభివ ృద్ధి చెందే విధంగా ప్రభుత్వ పరంగా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటామని ఆయన భరోసా కలిగించారు. అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నిక అయితే వచ్చే వేతనం గ్రామ అభివ ృద్ధికి ఉపయోగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పుతానని ఈ సందఠరేగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్దలు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి లక్ష్యం

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ప్రజా సంఘాలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దయపు రేణుక అన్నారు శనివారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల నుంచి విస్త ృత మద్దతు లభించిందని వారు అన్నారు గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు నిరంతరం పోరాడుతానని త్రాగునీరు డ్రైనేజీలు సిసి రోడ్లు వీధి దీపాలు పారిశుద్ధ్యం పేదలకు సంక్షేమ పథకాల వంటి అంశాలకు తొలి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా ప్రజాసంఘాలు తనపై నమ్మకంతో మద్దతుగా నిలవడం శక్తిని ఇస్తుందని ఎన్నికలలో గెలిచి గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ న్యాయవాదులు

**నాగర్ కర్నూల్:డిసెంబర్ 13ప్రజా జ్యోతి**

ఉమ్మడి మహబూబ్ నగర్ శాసన మండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి 85వ,జన్మదినం సందర్బంగా గవర్నమెంట్ ప్లీడర్‌బాబు పీయర్స్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ హమీద్ అలీ,స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దామోదర్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బ్రహ్మేశ్వర్ రావులు శనివారం ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి గ ృహంలో మర్యాదపూర్వకంగాకలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

